📢 పత్రికా ప్రకటన

**Full Report: Click Here**

**తెలంగాణలో ఉపాధి హామీ పనుల్లో మిశ్రమ ధోరణులు: పనిలో పాల్గొన్న కుటుంబాల సంఖ్య పెరిగినా ఆ మేరకు ఇతర ఉపాధి కొలమానాలు పెరగలేదు.**

📅 18 ఏప్రిల్ 2025 |
లిబ్‌టెక్ ఇండియా విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో ఉపాధి హామీ పథకం (MGNREGA) అమలు మిశ్రమ ధోరణులు చూపిస్తోంది. పథకంలో పాల్గొనిన కుటుంబాల సంఖ్య పెరిగినా, ఉపాధి హక్కుల పరంగా ముఖ్యమైన కొలమానాలలో పతనం కనిపిస్తోంది.

🔍 నివేదిక నుండి ముఖ్యాంశాలు:

📈 **పాల్గొనిన కుటుంబాల సంఖ్య పెరిగినప్పటికీ, పనిలో పెరుగుదల తక్కువ**

- ఉపాధి పొందిన కుటుంబాలు 2023-24 ల్లో 25.33 లక్షల నుండి 2024-25 లో 26.68 లక్షలకు (5.3%) పెరిగాయి.

- కానీ పథకంలో నమోదు ఐన కుటుంబాల సంఖ్య 53 లక్షల వద్ద నిలిచిపోయింది. (From 2023-24 to 2024-25)

- దేశవ్యాప్తంగా పాల్గొనిన కుటుంబాల సంఖ్య 3.5% తగ్గిన నేపథ్యంలో, తెలంగాణ పురోగతిని నమోదు చేసింది.

- అయితే ఫీల్డ్ సమాచారం ప్రకారం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల నేపథ్యంలో కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయడం పరిమితం చేస్తున్నారని అనిపిస్తుంది.

📉 **ఉపాధి పనిదినాలు స్వల్పంగా పెరిగినా, ఒక్కో ఇంటికి లభించిన సగటు పని దినాలు తగ్గినాయి.**

- మొత్తం పని దినాలు 12.1 కోట్ల నుండి 12.2 కోట్లకు (1.1%) పెరిగాయి. ఐతే జాతీయ స్థాయిలో పని దినాలు మాత్రం 7% శాతం తగ్గాయి. అంటే సాపేక్షంగా తెలంగాణా పరిస్థితి ఈ విషయంలో బాగుంది.
- ఒక్కో ఇంటికి లభించిన సగటు పని దినాలు 47.71 నుండి 45.80 రోజులకు (4%) తగ్గాయి.

- ఎక్కువ మంది పథకంలో పని చేసినా, అందరికీ తగిన స్థాయిలో పని లభించలేదు.

🚨 **100 రోజుల పని పొందిన కుటుంబాల సంఖ్యలో తీవ్ర పతనం**

- 100 రోజులు పని చేసిన కుటుంబాల సంఖ్య 1.35 లక్షల నుండి 0.93 లక్షలకు (31.1%) తగ్గింది.

- ఇది జాతీయ స్థాయి పతనం (9.5%) కంటే మూడు రెట్లు అధికం.

## 🌍 జిల్లాల మధ్య వ్యత్యాసాలు

- 32 జిల్లాల్లో 17 జిల్లాల్లో పని దినాలు పెరిగాయి.
- ములుగు (+36.5%), కామారెడ్డి (+24.6%), వరంగల్ (+23.7%) లో వృద్ధి, మేడ్చల్ (25.3%), సంగారెడ్డి (19.2%), మహబూబాబాద్ (18.1%) లో గణనీయమైన క్షీణత.

## 📆 ఏప్రిల్-మే లో వృద్ధి, తర్వాత క్షీణత

- ఏప్రిల్ (+88%) మరియు మే (+35%) నెలల్లో పని దినాల్లో భారీ పెరుగుదల.
- కానీ జూన్ 2024 నుండి మార్చి 2025 వరకు గత సంవత్సరం కంటే పని దినాలు తగ్గాయి.
- 2024 మే 24న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వానికి రాసిన లేఖలో 60% వ్యవసాయ ఖర్చుల నిబంధనల ఉల్లంఘనలపై ఆందోళన వ్యక్తం చేయడం తరువాత ఈ క్షీణత జరిగింది.

## 🧾 తొలగింపులు తగ్గకపోవడం, పునరుద్ధరణలో వెనుకబాటు

- నికరంగా 0.91 లక్షల మంది కార్మికులు తొలగించబడ్డారు.
- దేశవ్యాప్తంగా 119 లక్షల కొత్త కార్మికులు పథకంలో చేరగా, తెలంగాణ ఈ విషయంలో వెనుకబడింది.
- ఆధార్ పేమెంట్ వ్యవస్థను తప్పనిసరి చేయడం వలన గత 3 ఏళ్లలో రాష్ట్రం నుండి 6.1 లక్షల కుటుంబాలు, 21 లక్షల కార్మికులు మంది తొలగించబడ్డారు.

## 💸 అధిక వేతన నోటిఫికేషన్ ఉన్నా, వాస్తవ వేతనంలో తీవ్ర వ్యత్యాసం

- నోటిఫైడ్ వేతనం ₹300కి పెరిగినా, వాస్తవంగా కార్మికులు పొందిన వేతనం ₹213 మాత్రమే—కేవలం 71%.
- ఇది కుటుంబాల వార్షిక ఆదాయాన్ని ₹8,637 నుండి ₹9,770కి పెంచినప్పటికీ, పూర్తి చెల్లింపులు జరిగి ఉంటే అదే ఆదాయం ₹13,740 ఉండేది.
- రాష్ట్రం లో ఉపాధి హామీ లో పని చేసిన అన్ని కుటుంబాలకు ₹3,666.33 కోట్లు ఆదాయం వచ్చి ఉండేది కానీ కేవలం ₹2,607.01 కోట్లు మాత్రమే ఆదాయం వచ్చింది. అంటే ఆదాయం ₹1,059.32 కోట్లు తగ్గింది.
- నోటిఫైడ్ మరియు వాస్తవ వేతనాల మధ్య వ్యత్యాసం అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి.

🔗 **Read the Full Report:** http://libtech.in
📩 **Contact:** contactus@libtech.in | ☎️ +91 92465 22344